సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబరుకు వాట్సాప్ చేయండి

97053 47483

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ఘనంగా సరస్వతి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ఏయూ క్యాంపస్ : ఆంధ్ర విశ్వవిద్యాలయ అవుట్ గేట్ వద్ద శ్రీరామ లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర సిద్ధి వినాయక మహోత్సవాల్లో భాగంగా చిన్నారులతో సరస్వతి పూజలు మంగళవారం నిర్వహించారు. నిత్యం మండపంలో కుంకుమ పూజలు జరుపుతున్నారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. బుధవారం దీపారాధన, శుక్రవారం అన్న సమారాధన నిర్వహిస్తామని... శనివారం పంచామృత అభిషేకాలు జరిపి విగ్రహ ప్రతిష్ఠ మండపంలోనే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

23 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఎంవీపీ కాలనీ : టీటీడీ ధర్మప్రచార పరిషత్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంవీపీలోని కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. టీటీడీ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల పేరిట విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని దేవాలయాల్లో పలువురు ఆధ్యాత్మికవేత్తల భజనలు, ఉపన్యాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 2 నుంచి 23వ తేదీ వరకు వీటిని నిర్వహిస్తామని, పూర్తి వివరాలకు ఎంవీపీ కాలనీలోని టీటీడీ ధర్మప్రచార పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సీడబ్ల్యూసీకి ఐఐఏఎంబీ స్కూల్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఆచార్య కృష్ణమోహన్, తదితరులు

ఎంవీపీ కాలనీ : ప్రతిష్ఠాత్మక ఛేంజ్ మేకర్స్ - వరల్డ్ కప్ (సీడబ్ల్యూసీ)కి ఎంవీపీ కాలనీ ఐఐఏఎం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు స్కూల్ డైరెక్టర్ జనరల్ ఆచార్య కృష్ణమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం తరపున అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డవలప్‌మెంట్ సంస్థ వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం 1బీ) ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఎంపికలు చేసినట్లు తెలిపారు. డాక్టర్ వరలక్ష్మి సీరమ్ నేతృత్వంలో కిచెన్ గ్రీన్ టీమ్ ప్రాజెక్టు ద్వారా తమ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. తుది జాబితాలో 50 మంది విద్యార్థులు ఎంపికై న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ కార్యాలయంలో జరిగే 1ఎం1బీ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుతం తుది పోటీకి తమ బీస్కూల్ విద్యార్థులు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

భవనం నుంచి జారిపడి కార్మికుడి మృతి

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ పోలీసు స్టేషన్ పరిధి ఎంవీపీ కాలనీ సెక్టార్ - 10లోని ఓ నిర్మాణ భవనం నుంచి జారిపడి సంజు భూయా అనే కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బిహార్‌కు చెందిన త్రిపురారి మాంజి కుటుంబ సభ్యులతో కలిసి ఎంవీపీ కాలనీలోని కార్లాన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్‌లో నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ పనుల్లో భాగంగా అతని బంధువు సంజు భూయా సోమవారం తొలి అంతస్తులో పరికరాలను తనిఖీ చేసి తిరిగి కిందకు దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. దీంతో వెంటనే అతడిని సైట్ ఇంజినీర్లు కేజీహెచ్‌కు తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడు. ఈ నేపథ్యంలో మాంజి ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం



సాంబమూర్తి

పీఎం పాలెం: ఓ వృద్ధుడు అదృశ్యంపై పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... కొమ్మాదిలో దంతులూరి సాంబమూర్తి (64) కుటుంబంతో నివసిస్తున్నారు. ఇటీవల అతని భార్య మరణించింది. అప్పటి నుంచి మానసికంగా కుంగిపోతున్నాడు. డిప్రెషన్‌లో ఉన్న సాంబమూర్తి సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతని ఆచూకీ తెలిస్తే పీఎం పాలెం పోలీస్‌లకు లేదా 94407 96060కు సమాచారం అందించాలని సీఐ బాలకృష్ణ కోరారు.



జీవీఎంసీ పదో వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చైతన్యనగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, నాయకులు



22వ వార్డులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పీతల గోవింద్, నాయకులు



28వ వార్డులోని వేమన మందిరం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పల్లా దుర్గారావు, నాయకులు

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- మహానేతకు వాడవాడలా నివాళులర్పించిన నాయకులు, అభిమానులు
- సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు
- జీవీఎంసీ పదమూడో వార్డు రామకృష్ణాపురంలో రాజన్న విగ్రహం ఆవిష్కరణ



జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురంలో వైఎస్సార్ విగ్రహం ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, నాయకులు



16వ వార్డులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మొల్లి అప్పారావు, నాయకులు

ఆరిలోవ : దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అన్నారు. మహానేత వర్ధంతి సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జీవీఎంసీ పదమూడో వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణాపురంలో పార్టీ నాయకులు వంకర బాబూరావు, కాకర గోవింద్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు, నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి మహా నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుడి ఆశయసాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక మహిళలకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, మార్కండేయులు, కె.శిరీష, జి.విక్టర్, వి.ఈశ్వరరావు, వాసు, దుర్గారావు, వరలక్ష్మి, బేగం, కోటి, శ్రీనివాస్, అప్పలనాయుడు, పోలరావు, తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ తొమ్మిదో వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి ఆధ్వర్యంలో జోడుగుళ్లపాలెం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు దాస్, వార్డు అధ్యక్షుడు నీరజ్‌కుమార్, సత్యవాణి, ఈశ్వర్, అప్పారావు, భీమారావు, కొండమ్మ, తారక్, రాజు పాల్గొన్నారు.



తొమ్మిదో వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెంకటరత్న స్వాతి, వైఎస్సార్ సీపీ నాయకులు

- జీవీఎంసీ పదో వార్డు పరిధి న్యూశాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కె.ఆర్.పాత్రుడు, జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాస్, పార్టీ నాయకులు ఒమ్మి శ్రీను, వైదా నారాయణరావు, నాయుడు, శ్రీను, గురువులు, గోవింద్, కృష్ణ, సయ్యద్ అబ్దుల్ రావుఫ్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ పన్నెండో వార్డు పరిధి చినగదిలిలో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మొల్లి హేమంత్, సత్తి మందారెడ్డి, ముద్దాడ పాపారావు, సూర్యారావు, జ్యోతిప్రకాష్, బుజ్జి, మురళీ అర్జున్, సుజాత, సత్యవతి పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : పేదల గుండెల్లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికీ నిలిచే ఉంటారని వైఎస్సార్‌సీపీ 18వ వార్డు అధ్యక్షుడు ఉమ్మిడి కల్యాణ్ అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని 18వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు, చిన్నారులు వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ నిత్యం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేర్ల విజయచందర్, ఫిషర్‌మేన్ సొసైటీ అధ్యక్షుడు మరుపల్లి పరదేశి, మహిళ విభాగం అధ్యక్షురాలు ధనలక్ష్మి, యూత్ అధ్యక్షుడు వాసుపల్లి రాజేష్ పాల్గొన్నారు.

మద్దిలపాలెం : పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ కార్పొరేటర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, 15వ వార్డు ఇన్‌చార్జి నడింపల్లి కృష్ణంరాజు అన్నారు. సింహాద్రిపురంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులు, పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు కణితి మరియదాస్, బీసీ సెల్ ప్రెసిడెంట్ బుగత యేసు రత్నం, ఉపాధ్యక్షుడు కుదిరిల్ల వెంకటరావు, పెదిరెడ్ల నూకరాజు, అర్జీ వెంకటలక్ష్మి, భాస్కర రావు, రవికుమార్, వేలాంగిని, జగదీశ్వరరావు, బొడ్డేటి అచ్యుత, కాళ్ల పోలిరాజు, కర్రి వీర్రాజు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 22వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జి పీతల గోవింద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీతల మహేష్, రావాలు, శశికళ, అప్పలనాయుడు, పీతల అప్పారావు, పైడి శ్రీను, సూరిబాబు, శివ చంద్రరావు, రామిరెడ్డి, నిట్ట వెంకటరావు, ఒమ్మి శ్యామ్, చంద్రరావు, దువ్వి గోవింద్, అప్పలనాయుడు, శివ వెంకటరావు, రామ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

భానోజీనగర్‌లో కంటి వైద్య శిబిరం

బీచ్‌రోడ్డు : జీవీఎంసీ 28వ వార్డు భానోజీనగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ ఐ హాస్పిటల్ సహకారంతో తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంగారు భవానీశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 180 మందికి కంటి పరీక్షలు చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేయిస్తామని పల్లా దుర్గారావు తెలిపారు. అనంతరం జీవీఎంసీ 28వ వార్డులోని వేమన మందిరం వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో 28వ వార్డు అధ్యక్షుడు రాపాక శ్రీను, కామేష్, సంపంగి సురేష్, తోటపల్లి శ్రీను, బొండాడ వెంకట్రావు పాల్గొన్నారు.



భానోజీనగర్‌లో వైద్య శిబిరంలో స్థానికులు

- జీవీఎంసీ 20వ వార్డులోని గాంధీ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో సుస్థిర స్థానం

దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. స్వర్గీయ వైఎస్సార్ 16వ వర్ధంతిని జీవీఎంసీ 16వ వార్డు పార్టీ అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మొల్లి అప్పారావు, వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మి పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్, వార్డు మహిళ అధ్యక్షురాలు ఒమ్మి పోలరత్నం, తూర్పు యూత్ అధ్యక్షుడు రవికిరణ్ రెడ్డి, కొంగరాణి రాంబాబు, మీసాల ప్రదీప్, బొడ్డేటి సత్తిబాబు, సరగడ వేణుగోపాల్‌రెడ్డి, జగదీశ్వరి, సంధ్య, శశికళ, శ్రీదేవి, చింతా వెంకటరావు, జాన్ ప్రసాద్, యనమరెడ్డి కుమార్ రెడ్డి, తరుణ్ రెడ్డి, అబ్బాస్, షబ్బీర్ పాల్గొన్నారు.



17వ వార్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మొల్లి అప్పారావు, నాయకులు

- జీవీఎంసీ 23వ వార్డు మద్దిలపాలెం గాయత్రి స్కూల్, చెతన్యనగర్ పెద్ద నుయ్యి వద్ద వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వలంటీర్ విభాగం ప్రధాన కార్యదర్శి పులగం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీ గుడ్ల గణేష్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జి పులగం సూర్యనారాయణ రెడ్డి, వార్డు అధ్యక్షుడు బూస రమణరెడ్డి, నగిరెడ్ల పోలిశెట్టి, శశికళ పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : జీవీఎంసీ 17వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు తదితరులు నివాళులర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్, వార్డు అధ్యక్షుడు నీలా రెడ్డి, పిల్లా సత్యవతి, బోరా కుమార్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, గణేష్ రెడ్డి, పోలిరెడ్డి, లక్ష్మణరావు పాల్గొన్నారు.



జీవీఎంసీ పన్నెండో వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జీవీఎంసీ 18వ వార్డులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జీవీఎంసీ 20వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మొల్లి అప్పారావు, నాయకులు



జీవీఎంసీ 15వ వార్డులో పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణంరాజు, నాయకులు

మహిళలను మోసగిస్తున్న కూటమి పాలకులు



ఆదర్శనగర్‌లో వృద్ధుడికి కరపత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు

వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

ఆరిలోవ : కూటమి ప్రభుత్వంలో మహిళలకు మోసం జరుగుతోందని తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. జీవీఎంసీ పదో వార్డులో మంగళవారం 'బాబు షూరిటీ - మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శనగర్ ప్రాంతం 73వ బూత్ పరిధిలో వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు, స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు అందజేశారు. ప్రస్తుతం కూటమి పాలన వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్ పేరుతో మహిళల మధ్య పాలకులు గొడవలు పెడుతున్నారన్నారు. చాలీచాలని బస్‌లు వేసి రద్దీకి కారణమవుతున్నారని ఆరోపించారు. ఆ రద్దీలో సీట్లు లేక మహిళలు కొట్టుకొంటున్నారని తెలిపారు.

గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాస రావు, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు వైదా నారాయణరావు, ఇట్ల వరలక్ష్మి, సైదాబి, నారాయణమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డులోని పలు సచివాలయాల్లో అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జోన్ - 2 కమిషనర్ కనకమహాలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల నగదు అందించేందుకు వృద్ధులను సచివాలయానికి రప్పించడంపై మంగళవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన 'సచివాలయానికి రప్పించి పింఛన్ల' పంపిణీ అనే వార్తకు ఆమె స్పందించారు. ఇందులో భాగంగా రుషికొండ, ఎండాడ, సాగర్‌నగర్ సచివాలయాల్లో మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

అధికారులంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అందుకు విరుద్ధంగా ఉద్యోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతి సచివాలయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం



దాత నరసింగరావుకు బాండ్ అందిస్తున్న ఈవో

సింహాచలం: అప్పన్న అన్నప్రసాద పథకానికి విజయనగరం జిల్లా భోగాపురం మండలం, ముడసాలపేట గ్రామానికి చెందిన చెల్లిబోయిన నరసింగరావు మంగళవారం రూ.లక్ష విరాళాన్ని అందించారు. దేవస్థానం తరఫున దాతకు బాండ్‌ను ఈవో వి.త్రినాథరావు అందించారు. అధికారులు స్వామివారి దర్శనం కల్పించి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

నేత్రదానంపై అవగాహన అవసరం



అంబేడ్కర్ కూడలిలో ప్రదర్శన నిర్వహిస్తున్న మెడికల్ విద్యార్థులు

తగరపువలస: నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఒక దాత గరిష్ఠంగా 10 మందికి దృష్టిని అందించగలడని... మరణానంతరం కూడా మన కళ్లు ఇతరులకు వెలుగు, గౌరవంతో జీవించే అవకాశం ఇస్తాయన్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్న వారు ఏ వయసు వారైనా కూడా నేత్రదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ పీవీ సుధాకర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ బీవీఎస్ రత్నకుమారి, అధ్యాపకులు బి.ధర్మరాజు, రాజేశ్వరి పాల్గొన్నారు.

గెడ్డ శుభ్రం చేసి... చెత్త వదిలేశారు

ఆరిలోవ : జీవీఎంసీ పదమూడో వార్డు పరిధి ఆరిలోవ కాలనీ శివాజీనగర్ వద్ద గెడ్డలో పేరుకుపోయిన చెత్తను శానిటరీ సిబ్బంది వారం క్రితం తొలగించారు. ఆ తొలగించిన చెత్తను బయటకు తరలించడం మరిచిపోయారు. దీంతో చెత్త నుంచి వస్తున్న దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ గెడ్డలో అడ్డంగా ఉన్న మర్రి చెట్టు ఊడలు తొలగించి గెడ్డలో నెలలు తరబడి పేరుకుపోయిన మురుగు, చెత్త లేకుండా శుభ్రం చేశారు. అంతా బాగానే చేశారని అనుకునేలోగా... ఆ చెత్తను పక్కనే నివాసాలను ఆనుకుని నిరుపయోగంగా ఉన్న షాపింగ్ షెడ్ల ఆవరణలో దిబ్బలుగా వేసేశారు. వారం దాటినా ఆ చెత్త దిబ్బలు తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించలేదు. దీంతో ఆ చెత్త దిబ్బలు వర్షానికి తడిసిపోయి దుర్వాసన వస్తోందని, నిత్యం ఇళ్ల తలుపులు మూసుకుంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి గెడ్డలో చెత్త తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించిన వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత కూడా ఇప్పుడు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ చెత్త దిబ్బలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



శివాజీనగర్‌లో షాపింగ్ షెడ్ల వద్ద చెత్త